ప్రజావాణి ఎప్పటి వార్తలు అప్పుడే...
మన సమగ్ర
RNI NO:TGTEL/25/A5443
ప్రజావాణి
తెలుగు డైలీ
5 PM
బుధవారం , 14, అక్టోబర్, 2026
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY
https://epaper.prajavaani.net

సీజేపీ నేతల కస్టడీపై
విపక్షాలు ఫైర్
- జంతర్ మంతర్ దేశ ప్రజలదన్న రాహుల్ గాంధీ

దిల్లీ:దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన తెలిపిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) కార్యకర్తలను జ్యుడీషియల్ కస్టడీకి పంపడంపై ప్రతిపక్షాలు తీవ్రంగా స్పందించాయి. జాతీయ జెండాను ప్రదర్శించినందుకు యువతను జైలుకు పంపడమేంటని ప్రశ్నించాయి. నిరసన తెలిపే హక్కును హరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విపక్ష నేతలు విమర్శించారు. జంతర్‌మంతర్ దేశ ప్రజలదని, దాన్ని తిరిగి సాధించుకుంటామని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించేవారిని జైల్లో పెడుతున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. జంతర్‌మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతూ త్రివర్ణ పతాకాన్ని ప్రదర్శించడం నేరం కాదని రాహుల్ గాంధీ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఇలా చేసినందుకు యువతను జైలుకు పంపడం పిరికిపంద చర్యగా అభివర్ణించారు. విద్యార్థులు, యు వత, జర్నలిస్టులు, ఇండియా కూటమి వేర్వేరు వేదికలపై ఉన్నప్పటికీ అందరి లక్ష్యం ఒక్కటే. రాజ్యాంగం కల్పించిన హక్కులను కోరుతూ పౌరులు చేస్తున్న ఆందోళనలన్నీ ఒకే పోరాటంలో భాగం. జంతర్‌మంతర్ భారత ప్రజలకు చెందినది. దాన్ని తిరిగి సాధించుకుంటాం. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాపాడుకోవాల్సిన అవసరం ఉంది' రాహుల్ గాంధీ తెలిపారు.

కమలంలో ఎమ్మెల్సీ కుస్తీ..
రాంచందర్‌రావుకే మొగ్గు?

- తెలంగాణలో రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలపై బీజేపీ ఫోకస్
- హైదరాబాద్ స్థానం నుంచి బలంగా వినిపిస్తున్న రాంచందర్‌రావు పేరు
- రెండు సీట్లకు పెద్ద సంఖ్యలో పోటీ పడుతున్న ఆశావహులు
- అభిప్రాయ సేకరణ పూర్తి చేసిన కమిటీలు.. త్వరలో అధిష్ఠానానికి నివేదిక
- ఒక స్థానాన్ని బీసీ వర్గానికి కేటాయించే యోచనలో పార్టీ నాయకత్వం

హైదరాబాద్ :తెలంగాణలో జరగబోయే రెండు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసే ప్రక్రియను భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ముమ్మరం చేసింది. ఈసారి టికెట్ల కోసం గతంలో ఎన్నడూ లేనంతగా ఆశావహులు పోటీ పడుతుండటంతో, ఎంపిక ప్రక్రియ ఆసక్తికరంగా మారింది. మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ స్థానానికి సిట్టింగ్ ఎమ్మెల్సీ, పార్టీ సీనియర్ నేత ఎన్. రాంచందర్‌రావు పేరు బలంగా వినిపిస్తున్నప్పటికీ, పలువురు సీనియర్లు గట్టిగా లాబీయింగ్ చేస్తుండటంతో పార్టీలో ఉత్కంఠ నెలకొంది. ఈ రెండు స్థానాలకు సంబంధించి ఆశావహుల నుంచి అభిప్రాయాలను సేకరించేందుకు బీజేపీ రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసింది. మంగళవారం ఈ కమిటీలు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ఇతర ముఖ్య నేతల నుంచి అభిప్రాయాలను స్వీకరించాయి. ఈ నివేదికలను బుధవారం రాష్ట్ర నాయకత్వానికి అందజేయనున్నాయి.

మహబూబ్‌నగర్-రంగారెడ్డి-హైదరాబాద్ పట్టభద్రుల స్థానానికి సుమారు 13 మంది, నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానానికి ఏడుగురు నేతలు పోటీలో ఉన్నారు. హైదరాబాద్ స్థానానికి రాంచందర్‌రావుతో పాటు పార్టీ అధికార ప్రతినిధి ఎన్వీ సుభాష్, డోకూరి పవన్‌కుమార్, గౌతమ్ రావు, శ్రీవర్ధన్ రెడ్డి వంటి నేతలు టికెట్ ఆశిస్తున్నారు. అయితే, మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ తన అనుచరుడైన పవన్‌కుమార్‌కు టికెట్ ఇవ్వాలని పట్టుబడుతున్నట్లు సమాచారం. మరోవైపు నల్గొండ-ఖమ్మం-వరంగల్ స్థానాన్ని బీసీ అభ్యర్థికి కేటాయించాలనే యోచనలో పార్టీ ఉన్నట్లు తెలుస్తోంది. ఈ స్థానం కోసం పీఆర్‌టీయూ నేత భిక్షంగౌడ్, పుల్లారావు యాదవ్, డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, కాసం వెంకటేశ్వర్లు తదితరులు పోటీ పడుతున్నారు.

దసరాకు టీజీఎస్ఆర్టీసీ భారీ ఏర్పాట్లు..
7 వేల ప్రత్యేక బస్సులు సిద్ధం

హైదరాబాద్:
బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా సొంత ఊళ్లకు వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) భారీ ఏర్పాట్లు చేసి ంది. రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 7 వేల ప్రత్యేక బస్సులను నడ పనున్నట్లు ప్రకటించింది. ఈ నెల 20వ తేదీ వరకు ఈ ప్రత్యేక సర్వీసులు అందుబాటులో ఉంటాయని రంగారెడ్డి రీజియన్ రీజనల్ మేనేజర్ శ్రీదేవి వెల్లడించారు.పండుగ రద్దీని దృష్టిలో ఉంచుకుని కొన్ని కీలక తేదీల్లో ప్రత్యేక బస్సు ల్లో ఛార్జీలను 50 శాతం పెంచుతున్నట్లు టీజీఎస్ఆర్టీసీ తెలిపింది. అక్టోబరు 9, 10, 16, 17 తేదీల్లో హైదరాబాద్ నుంచి ఇతర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు, తిరుగు ప్రయా ణంలో అక్టోబరు 25, 26 తేదీల్లో ఈ పెరిగిన ఛార్జీలు వర్తి స్తాయి. అయితే, సాధారణ రోజుల్లో నడిచే బస్సుల ఛార్జీల్లో ఎలాంటి మార్పు ఉండదని అధికారులు స్పష్టం చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత ప్రయాణ సౌకర్యం అన్ని బస్సుల్లో యథావిధిగా కొనసాగుతుంది.ఈ 7 వేల ప్రత్యేక బస్సుల్లో అత్యధికంగా కరీంనగర్ జోన్‌కు 3,533 బస్సులు కేటాయించారు. హైదరాబాద్ జోన్‌కు 2,155, గ్రేటర్ హైదరాబాద్ జోన్‌కు 1,312 బస్సులు నడుస్తాయి. వీటితో పాటు నల్గొండకు 815, మహబూబ్‌నగర్‌కు 645, రంగారెడ్డి రీజియన్‌కు 440, మెదక్‌కు 255 బస్సులు ఏర్పాటు చేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి నుంచి అక్టోబరు 16న 1,354, 17న 1,211 బస్సులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాలకు బయలుదేరనున్నాయి.

ఏపీ లిక్కర్ స్కాంలో
కీలక పరిణామం

అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన మద్యం కుంభకోణం కేసులో విచారణ మరింత వేగవంతమైంది. ఈ కేసులో రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రజత్ భార్గవకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నోటీసులు జారీ చేసింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (గ్రామీణా) కింద నమోదైన కేసులో భాగంగా, హైదరాబాద్‌లోని తమ ప్రాంతీయ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని ఆదేశించింది.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రజత్ భార్గవ ఎక్సైజ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ సమయంలో రూపొందించిన నూతన మద్యం విధానం, మద్యం బ్రాండ్ల ఆమోదం, కొనుగోళ్లలో జరిగిన అక్రమాలపై ఈడీ ప్రధానంగా దృష్టి సారించింది. ఈ వ్యవహారంలో భారీగా నగదు చేతులు మారిందనే ఆరోపణల నేపథ్యంలో ఈడీ మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేస్తోంది.ఈ కేసులో ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ సీఐడీకి చెందిన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) రజత్ భార్గవను పలుమార్లు విచారించి, ఆయన వాంగ్మూలాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే.

32 నెలల్లో ఏకంగా 3.77 కోట్ల
ట్రాఫిక్ ఉల్లంఘనలు

హైదరాబాద్:కొందరు ఏ శుభకార్యానికో వెళ్లొస్తుంటారు. మరికొందరు ఉపాధిరీత్యా బయటకు వస్తుంటారు. ఇలా ఏదో ఒక అవసరం కోసం రోజులో ఒక్కసారైన రోడ్డు ఎక్కాల్సి వస్తుంది. ఈ క్రమంలో ఇంటి నుంచి బయటకు వెళ్లిన మనిషి ఒక్కోసారి క్షేమంగా తిరిగిరాని పరిస్థితులు నెలకొంటున్నాయి. దీనికి ప్రధాన కారణం ట్రాఫిక్? ఉల్లంఘనలు. దీంతో అనేక మంది ప్రాణాలు కోల్పుతున్నారు. శాశ్వతంగా వైకల్యం బారినపడుతున్నారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై భారీగా కేసులు నమోదవుతున్నా చాలా మంది వాహనదారుల్లో కనీస మార్పు రావడం లేదు. తాజాగా వెలువడిన గణాంకాలే ఇందుకు సజీవ సాక్ష్యం.తెలంగాణ వ్యాప్తంగా 2024 నుంచి ఈ ఏడాది ఆగస్టు 15 వరకు అంటే కేవలం 32 నెలల కాలంలో ఏకంగా 3,77,56,997 ట్రాఫిక్? ఉల్లంఘనలు నమోదయ్యాయి. ఇందులో ఆందళనకర స్థాయిలో హెల్మెట్ లేని ప్రయాణానికి సంబంధించినవే 2.48 కోట్ల కేసులున్నాయి.

అల్పాహార పథకం సూపర్ హిట్..
బడుల్లో 22 శాతం పెరిగిన హాజరు!

హైదరాబాద్: నగరంలో క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల టవర్ల లబ్ధిదారులకు తెలంగాణ హౌసింగ్ బోర్డు కీలక ప్రకటన చేసింది. లబ్ధిదారులు తమ వాటాగా చెల్లించాల్సిన లక్ష రూపాయల మొత్తానికి అక్టోబరు 9వ తేదీని తుది గడు వుగా నిర్ణయించింది. ఈ గడువులోగా డబ్బు చెల్లించని వారి ప్రొవిజినల్ అలా ట్‌మెంట్ లెటర్లను ఎలాంటి ముందస్తు నోటీసు లేకుండానే రద్దు చేస్తామని స్పష్టం చేసింది.తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్, హౌసింగ్ కమిషనర్ వి.పి.గౌతమ్ ఆదివారం ఈ వివరాలు వెల్లడించారు. క్యూర్ పరిధిలోని 16 అసెంబ్లీ నియో జకవర్గాల్లో మొత్తం 5,501 మందికి ప్రొవి జినల్ అలాట్‌మెంట్ లెటర్లు జారీ చేయగా, ఇప్పటివరకు 3,271 మంది (దాదాపు 59.46 శాతం) మాత్రమే తమ చెల్లింపులు పూర్తి చేసినట్లు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులు కూడా వెంటనే స్పందించి, గడువులోగా ఆన్‌లైన్‌లో చెల్లింపులు పూర్తి చేయాలని ఆయన కోరారు.అక్టోబరు 9 తర్వాత గడువును పొడిగించే ప్రసక్తే లేదని కమిషనర్ గౌతమ్ తేల్చిచెప్పారు. గడువులోగా చెల్లించడంలో విఫలమైన వారి కేటాయింపులను రద్దు చేసి, ఆ ఖాళీలను వెయిటింగ్ లిస్టులో ఉన్న సుమారు 35 వేల మంది అర్హులైన దరఖాస్తుదారులకు కేటాయి స్తామన్నారు. రాబోయే నెలల్లో లాటరీ పద్ధతిలో కేటాయింపులు ఆయన వివరించారు.

హైదరాబాద్ నీటి సరఫరాపై
సీఎస్ సమీక్ష

హైదరాబాద్ :ఎల్‌నినో ప్రభావంతో జలాశయాల్లో నీటి మట్టాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో, హైదరాబాద్ మహానగరానికి నిరంతరాయంగా తాగునీటిని సరఫరా చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ అంశంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మంగళవారం జీహెచ్ఎంసీ, మల్కాజిగిరి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. జలాశయాల్లో నీటి నిల్వలు తక్కువగా ఉన్నప్పటికీ, అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం హైదరాబాద్ నగరానికి ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్, మంజీరా, కృష్ణా, గోదావరి నుంచి సుమారు 560 ఎంజీడీల నీరు అందుతోంది. దీనికి అదనంగా మరో 60 ఎంజీడీల నీటిని సమీకరించేందుకు ప్రభుత్వం పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇందులో భాగంగా కృష్ణా నది నుంచి 15 ఎంజీడీలు, మిషన్ భగీరథ ద్వారా 40 ఎంజీడీలు, ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్‌ల నుంచి 5 ఎంజీడీల అదనపు నీటిని తరలించనున్నారు. మల్లన్నసాగర్‌లో ప్రస్తుతం 5 టీఎంసీల నీరు అందుబాటులో ఉండగా, నవంబర్ నాటికి పైప్‌లైన్ పనులు పూర్తయితే మరో 20 ఎంజీడీల నీరు లభించనుందని అధికారులు వెల్లడించారు.

సిద్దిపేట అభివృద్ధిని జీర్ణించుకోలేక కాంగ్రెస్, బీజేపీ నాయకుల విమర్శలు

ఆగిపోయిన అభివృద్ధి పనులపై సమాధానం చెప్పాలి
బీఆర్ఎస్వీ రాష్ట్ర యువ నాయకులు మొకిల్ల శ్రీకాంత్ రెడ్డి

సిద్దిపేట, అక్టోబర్ 14 (ప్రజావాణి)
సిద్దిపేట జిల్లాలో పదేళ్లుగా జరిగిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే కాంగ్రెస్, బీజేపీ నాయకులు విమర్శలు చేస్తున్నారని బీఆర్ఎస్వీ రాష్ట్ర యువ నాయకుడు మొకిల్ల శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవపూర్ గ్రామంలో విద్యార్థి నాయకులతో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్రంలో సిద్దిపేట జిల్లాను మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు కృషితో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారని తెలిపారు.జిల్లా ఏర్పాటై పదేళ్లు పూర్తయిన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే హరీశ్ రావు ఆధ్వర్యంలో ప్రజలు స్వచ్ఛందంగా, రాజకీయాలకు అతీతంగా దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకుంటే కాంగ్రెస్, బీజేపీ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.ఉత్సవాలకు రూ.20 కోట్లు ఖర్చు చేశారంటూ చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదని పేర్కొన్నారు.సిద్దిపేట ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రిని తీసుకురావడంతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల, అగ్రికల్చర్ కళాశాల, బీఎస్సీ నర్సింగ్ కళాశాల ఏర్పాటు చేయడంలో హరీశ్ రావు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఐటీ టవర్స్, రైతుల అవసరాల కోసం విద్యుత్ శాఖ ఎస్ఈ కార్యాలయం ఏర్పాటు చేయడం ద్వారా జిల్లా అభివృద్ధికి కృషి చేశారని తెలిపారు.జిల్లా ఏర్పాటు తర్వాత అధికార యంత్రాంగం ప్రజలకు అందుబాటులో ఉండటంతో ప్రభుత్వ సేవలు సత్వరంగా అందుతున్నాయని పేర్కొన్నారు.నిరుపే ✓ యువతీ యువకులు ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యేందుకు గ్రంథాలయం, ఉచిత శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో పలు అభివృద్ధి పనులు నిలిచిపోయాయని శ్రీకాంత్ రెడ్డి ఆరోపించారు. సుమారు 10 శాతం పనులు పూర్తయిన దశలోనే నిలిచిపోయిన వెయ్యి పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం, వెటర్నరీ కళాశాల రద్దు, ఇతర పెండింగ్ పనులపై కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు.కోమటి చెరువు పక్కన ఆహ్లాదకర వాతావరణంలో ఏర్పాటు చేసిన శిల్పారామం ప్రారంభాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని ఆరోపిస్తూ, దాని అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసి వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులను డిమాండ్ చేశారు.సిద్దిపేట అభివృద్ధిపై అసత్య ప్రచారాలు చేయడం మానుకొని, నిలిచిపోయిన అభివృద్ధి పనుల పూర్తికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో బీఆర్ఎస్వీ సిద్దిపేట జిల్లా నాయకుడు పిట్ల రాకేష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గ్యార మహేష్, సిద్దిపేట రూరల్ మండల నాయకులు పాపగారి శ్రీకాంత్, దేశ్‌పాండే విక్రమ్ రావు, పంది వెంకటేష్ పాల్గొన్నారు.

కామారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఆయిల్ వార్ మారుతి ఎన్నిక.

మన ప్రజావాణి జుక్కల్ ఆర్ సి ప్రతినిధి అక్టోబర్ 14
కామారెడ్డి భారతీయ జనతా పార్టీ కామారెడ్డి జిల్లా ప్రధాన సెక్రెటరీగా జుక్కల్ మండల కేంద్రానికి చెందిన ఆయిల్ వారు మారుతి నియమితులయ్యారు.బీజేవైఎం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీలం చిన్నరాజులు ఆదేశాల మేరకు, జిల్లా ప్రధాన కార్యదర్శి మారుతి ప్రకటించారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ బిసి యువకునికి మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని మారుతి తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వివాహ వేడుకలో టీవైజేఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎండీ అభేద్

మన సమగ్ర ప్రజావాణి అక్టోబర్ 14 జోగిపేట : జిల్లా ప్రతినిధి
నూతన వరుడు అబ్దుల్ రహీమ్‌కు శుభాకాంక్షలు
వివాహ విందు కార్యక్రమంలో టీవైజేఎఫ్ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎండీ అభేద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వరుడు అబ్దుల్ రహీమ్‌ను కలిసి వివాహ శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన దంపతులు జీవితాంతం ఆనందంగా, అన్యోన్యంగా జీవించాలని, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకను ఘనంగా నిర్వహించిన ఇరు కుటుంబాల సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండీ మహమూద్, ఎండీ ఇమ్రాన్, ఎండీ అన్వర్, అబ్దుల్ అబిల్ పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

జనం నోట్లో మన్ను కొట్టి.. బిల్లు లేకుండా లక్షల దందా!

తనిఖీలకు వణుకుతున్న మెడికల్ షాపులు.. తెరపైకి వస్తున్న నిజాలు.

ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి)
గోవిందరావుపేట మండలం
పసర గ్రామంలో మెడికల్ షాపుల్లో అధికారులు తనిఖీలు చేశారు. తాజుద్దీన్ గారు, డ్రగ్ ఇన్ స్పెక్టర్ గారు షాపుల్లోకి వెళ్లి బిల్లులు, మందులు చెక్ చేశారు.అప్పుడు ఒక విషయం బయటపడింది. ఒక షాపులో 2025 బిల్లుల్లో సరైన వివరాలు లేవు. మందు పేరు, కంపెనీ, ధర, ఎక్స్ పైరీ డేట్ కూడా సరిగ్గా రాయలేదు.ఇది పెద్ద తప్పు. మందులు కొన్నప్పుడు బిల్లు ఇవ్వడం షాపు వాళ్ల బాధ్యత. బిల్లు ఉంటేనే మనం ఎంత డబ్బు కట్టామో, ఏ మందు కొన్నామో తెలుస్తుంది.కానీ పసరలో కొన్ని షాపుల్లో బిల్లు అడిగితే ఇవ్వడం లేదని జనం చెబుతున్నారు. ఇది సరైన పద్ధతి కాదు.బిల్లు లేకపోతే నకిలీ మందు ఇచ్చినా, ఎక్కువ డబ్బు తీసుకున్నా మనకు తెలియదు. తర్వాత ఎవరినీ అడగలేం.అందుకే అధికారులు చెబుతున్నారు.. మందులు కొన్న ప్రతిసారీ బిల్లు తప్పనిసరిగా తీసుకోండి. బిల్లు మీ హక్కు.ఒకవేళ బిల్లు ఇవ్వకపోతే భయపడొద్దు. అధికారులకు చెప్పండి. అలాంటి షాపులపై చర్యలు తీసుకుంటారు.మీ ఆరోగ్యం.. మీ చేతుల్లోనే ఉంది. బిల్లు అడగండి.. మోసపోకుండా ఉండండి.తనిఖీలకు వణుకుతున్న మెడికల్ షాపులు.. తెరపైకి వస్తున్న నిజాలు!హా× తాజుద్దీన్, డ్రగ్ ఇన్ స్పెక్టర్ తనిఖీలకు వచ్చారని తెలియగానే పసరలోని పలు మెడికల్ షాపుల్లో హడావుడి మొదలైంది. ఉన్నఫలంగా షట్టర్లు దించేసిన వాళ్లు కొందరైతే, రికార్డులు సర్దడంలో బిజీ అయిన వాళ్లు మరికొందరు. తనిఖీ చేసిన ఒక షాపులో బిల్లుల్లో కంపెనీ పేరు, ధర, గడువు తేదీలు లేకపోవడం చూసి అధికారులే ఆశ్చర్యపోయారు. ఒక్క షాపులోనే ఇలా ఉంటే, మిగతా షాపుల్లో ఇంకెన్ని లోపాలు ఉన్నాయోనని ప్రజలు అనుమానిస్తున్నారు. ఈ తనిఖీలు ఒక్కరోజుతో ఆపకుండా ప్రతి వారం చేయాలని ప్రజలు కోరుతున్నారు. అప్పుడే అసలు నిజాలు పూర్తిగా బయటకు వస్తాయని అంటున్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి: తహసీల్దార్ పురుషోత్తం

పరిగి , అక్టోబర్ 14(ప్రజావాణి)

పట్టభద్రుల (గ్రాడ్యుయేట్) ఎమ్మెల్సీ ఎన్నికల ఓటర్ల జాబితాలో అర్హులైన ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని కుల్కచర్ల తహసీల్దార్ పురుషోత్తం కోరారు. బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హులైన పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి డిగ్రీ లేదా దానికి సమానమైన విద్యార్హత కలిగిన పట్టభద్రులు ఓటరు ఫారం-18 (ఫీశీతీఎ-18) ద్వారా ఆన్‌లైన్‌లో గానీ, లేదా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నేరుగా గానీ దరఖాస్తు చేసుకోవచ్చు. జతచేయాల్సిన పత్రాలు.. దరఖాస్తుతో పాటు డిగ్రీ ఒరిజినల్/ప్రొవిజనల్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో మరియు గెజిటెడ్ అధికారితో అటెస్టేషన్ చేయించిన సర్టిఫికెట్ కాపీలను సమర్పించాల్సి ఉంటుంది.సాధారణ ఎన్నికల ఓటరు జాబితాలో పేరు ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయడానికి ప్రత్యేకంగా పట్టభద్రుల ఓటరుగా నమోదు చేసుకోవడం తప్పనిసరి అని ఆయన స్పష్టం చేశారు. నిర్దేశిత గడువు ముగిసేలోగా అర్హులైన పట్టభద్రులందరూ ఓటరుగా నమోదు చేసుకుని ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని ఎమ్మార్వో కోరారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎన్. గొల్లపల్లి కాలనీలో తాగునీటి కష్టాలు

నీటి సమస్యను పరిష్కరించాలని రోడ్డెక్కిన కాలనీవాసులు

ప్రజావాణి దినపత్రిక ప్రతినిధి మార్కాపురం జిల్లా అక్టోబర్ 13
కనిగిరి: కనిగిరి మండలం ఎన్. గొల్లపల్లి కాలనీలో తాగునీరు, రోజువారీ అవసరాలకు సరిపడా నీరు అందక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నీటి సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ కాలనీవాసులు రోడ్డెక్కి నిరసనకు దిగారు.ప్రస్తుత ప్రభుత్వం, సంబంధిత అధికారులు తమ సమస్యను పట్టించుకోవడం లేదని కాలనీ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలోనూ ఇలాంటి నీటి సమస్య ఎదురైనప్పుడు అప్పటి పాలకులు వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించారని గుర్తుచేశారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని వాపోయారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఎన్. గొల్లపల్లి కాలనీలో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కాలనీవాసులు డిమాండ్ చేస్తున్నారు.

కరెంటు కోతలు విధించొద్దని బీఆర్ఎస్ నిరసన..

ప్రజావాణి,ఇనుగుర్తి: పంటలు ఎండిపోతున్నాయని కరెంటు కోతలు విధించవద్దని కోరుతూ మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలం చిన్న ముప్పారం విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట బీఆర్ఎస్,బిజెపి, నాయకులతోపాటు రైతులు బైఠాయించి కాలిన మోటార్ ప్రదర్శించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా సర్పంచ్ రాయలి భవాని శేఖర్ మాట్లాడుతూ అప్రకటిత విద్యుత్ కోతలు విధించడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే కరెంటు కోతలు ఎత్తివేసి నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేయకపోవడంతో వ్యవసాయ విద్యుత్ మోటార్లు,స్టార్టర్లు కాలిపోయి రైతులు బజారున పడే పరిస్థితి దాపురించిందని ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో
ఉపసర్పంచి మల్లం ఐలయ్య,కాలేరు నేతాజీ,తాడబోయిన లింగయ్య, దేవేందర్,బిక్షపతి,కారుపోతుల సుమన్,నామాల మహేష్,బోళ్ళ అనిల్, కాలేరు నందయ్య, చిన్నాల కట్టమల్లు,నర్రా అశోక్, భాష బోయిన ఉమేష్ శాలువా మల్లయ్య, కాలేరు ముత్తేశ్వర్లు,రాయల ఉప్పలయ్య రాయలి గంగాధర్,గుండా వెంకన్న నర్ర వీరన్న తోడేటి మల్లయ్య కాలేరు లక్ష్మీనరసు కాలేరు రాజు,దస్తరి రాజమల్లు,కాలేరు మల్లికార్జున్ ఈ ధర్నాలో చాలామంది రైతులు పాల్గొన్నారు.

ఆ వ్యవహారంలో ఇంకా కొనసాగుతున్న హైడ్రామ..?

నివేదిక అందించడంలో జాప్యం చేస్తున్న కల్లూరు డిఎల్పిఓ
కలెక్టర్ ఆదేశాలు ఉల్లంఘనలు..?
11 నెలలు గడుస్తున్న బాధితులకు దక్కని న్యాయం..
చింతకాని పందిళ్ళపల్లి వ్యవహారంలో ఎటు తేల్చని అధికారులు..?
నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తేల్చారు చర్యలు మరిచారా...?
ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి

ఖమ్మం జిల్లాలో రెవెన్యూ అధికారుల అక్రమాలతో పాటు. పంచాయతీరాజ్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో కాసుల కక్కుర్తికి చింతకాని మండలం పందిళ్ళపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తికి చెందిన రేకుల షెడ్డు ను మధిర మండలం మాటూరు పంచాయతీ కార్యదర్శి బండి నాగేంద్రబాబు కాసులకు కక్కుర్తి పడి ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి అక్రమంగా ప్రభుత్వ రికార్డులలో నమోదు చేసి ఇటీవల వెలుగు చూసిన తర్వాత రికార్డులను బుట్ట దాఖలు చేసి వ్యవహారం ఖమ్మం జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన ఓ ఎంపీ ఓ పాటు ప్రస్తుతం కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శి పై కూడా పలు విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా కాలిపోలేదు అంటూ సాక్షాత్తు చింతకాని సబ్ ఇన్స్పెక్టర్ పేర్కొన్నట్లు తెలిసింది. ఆ సమయంలో విధులు నిర్వహించని సదరు అవినీతి పంచాయతీ కార్యదర్శి నిర్వహించినట్లు అధికారులను తప్పుదారి పట్టించి క్షేత్రస్థాయిలో విఫలమైనట్లు అధికారులు తోపాటు జిల్లా కలెక్టర్ ధ్రువీకరించారు. ఈ నేపథ్యంలో చింతకాని ఎంపీ ఓ రికార్డులను రిపోర్టులను అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కొన్ని నెలల పాటు ఈ వ్యవహారం పై మన ప్రజావాణి తెలుగు దినపత్రిక బాధితుల కు అండగా సమగ్ర వార్తా కథనాలు అందించిన సంగతి తెలిసిందే ఈ నేపథ్యంలో కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లా కల్లూరు డిఎల్పిఓ విజయలక్ష్మిని విచారణ అధికారిగా నియమించి నివేదిక అందించాలని ఆదేశించినప్పటికీ విచారణ పూర్తి చేశారు కానీ నివేదిక అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు బాధితులు ప్రజాసంఘాల నేతలు హక్కుల సంఘాలు నిలదీస్తున్నాయి. కొంతమంది జర్నలిస్టులు సంప్రదిస్తే రిపోర్టు పెట్టాం అంటూ తప్పుడు స్టేట్మెంట్లు ఇస్తూ కాలయాపన చేయటంతో బాధిత కుటుంబం తీవ్ర మనోవేదంతో పాటు ఆర్థికంగా నష్టపోతున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు. కాగా ఈ వ్యవహారంలో జిల్లా స్థాయి అధికారులతో పాటు కలెక్టర్లు బదిలీ జరిగిన కానీ నేటి వరకు అక్రమంగా రికార్డులలో నమోదు చేసిన పంచాయతీ కార్యదర్శులపై ఆన్లైన్ చేసిన మరో అధికారి రిజిస్ట్రేషన్కు సహకరించిన తాజా కార్యదర్శి పై చర్యలు తీసుకునేందుకు సమయం దొరకకపోవడంతో తీవ్ర విమర్శలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్ డిపిఓ తీసుకునే చర్యలపై ఉత్కంఠత నెలకొనదని సమాచారం. సివిల్ సర్వీసెస్ చట్టాలను ఉల్లంఘించి నిబంధనలు పక్కనబెట్టి దర్జాగా రికార్డులలో నమోదు చేసి కాసులను దండుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్న వేళ సమగ్ర విచారణ ఆధారంగా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com